

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 132 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 12, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కలతప్పుతున్న.. క్రికెట్ స్టేడియాలు !



- ఉప్పల్ స్టేడియంలో ఊహకందని దందా నడుస్తుంది
- ఒకవైపు బ్లాక్ టికెట్లు మరోవైపు క్రికెట్ బెట్టింగ్‌లు
- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఏం చేస్తున్నట్లు
- కోట్లాది క్రికెట్ అభిమానులను అలరిస్తున్నారా ఆటాడిస్తున్నారా
- దేశంలోని ప్రధాన స్టేడియాల్లో క్రికెట్ లాబీయింగ్ జోరుగా నడుస్తుంది
- క్రికెట్ ఆకర్షణతో బెట్టింగుల వ్యాపారాలు పెరిగిపోతున్నాయి
- ఐపీఎల్ అనేది వేలకోట్ల బెట్టింగ్ వ్యాపారాలకు తెరలేపుతుంది
- క్రికెట్ పై మక్కువతో ఊగిపోతున్న యువత
- సంబరాల మధ్య ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు
- క్రికెట్ మ్యాచ్ లలోనే కాదు క్రికెట్ పద్ధతిలో కూడా తేడాలు ఏర్పడుతున్నాయి
- డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశవ్యాప్తంగా క్రికెట్ ప్రేక్షకులను అలరించడానికి ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియం లీగ్) సీజన్ ఎంతో దోహదపడుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వాళ్లను దేశంలోని ఐపిఎల్ కోసం నిర్వహిస్తున్న వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేస్తూ టీంలను ఏర్పరచుకొని ఐపీఎల్ సీజన్ కు సిద్ధమవడం గమనార్హం అన్నారు.మొట్టమొదటి ఐపీఎల్ ప్రారంభమైనది మొదలుకొని నేటి వరకు కొన్ని లక్షల కోట్ల బెట్టింగ్ వ్యాపారాలు జరిగినాయని స్వయంగా క్రీడా మైదానంలో మ్యాచులు జరుగుతున్న సందర్భంలో ఆటగాళ్ల కదలికలు గెలుపోటమిలలో ప్రభావాలు కనపరుస్తూ దేశ ప్రజలనే కాదు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఉద్రూతలూగించేలా చేస్తు న్నాయన్నది వాస్తవమన్నారు.గెలవాల్సిన మ్యాచులు ఓడిపోతుండడం ఓడిపోవాల్సిన మ్యాచులు గెలుస్తుండడం ఇదంతా చూస్తుంటే క్రికెట్

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. - హైదరాబాద్, జై భీమ్ న్యూస్



2

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి

తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని వ్యాఖ్య

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా, కారుకూతలు కూసినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతిపక్షాల తాటాకు చప్పుళ్లకు తాము బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి

- మిగతా 2లో..

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

2





## అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్

రూ.15 వేల కోట్ల విలువైన భూమికి రక్షణ

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

- సంగారెడ్డి, జై భీమ్ న్యూస్

2

# అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్

### రూ.15 వేల కోట్ల విలువైన భూమికి రక్షణ



**సంగారెడ్డి, జై భీమ్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.ఏ. ముఖీం నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. ఇందులో 40 ఎకరాల్లో నిర్మించిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌తో పాటు, అతని సోదరుడు ఎం.ఏ. అజీం 2.20 ఎకరాల్లో కట్టిన 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. స్విమ్మింగ్ పూల్, పశువుల పాకలు, గుర్రాల కోసం నిర్మించిన షెడ్లను సైతం తొలగించారు. అయితే, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు మైకుల ద్వారా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ చర్యతో, ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న పాత లేఅవుట్ల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అమీన్‌పూర్ మండలం ఈలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు ఉన్న 1,263 ఎకరాల భూమి నిజాం పాలకులకు చెందినదిగా రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ తర్వాత ఇది ప్రభుత్వ భూమిగా మారింది. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 1998లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అనంతరం 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ భూమి ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముఖీం 2006లో ఇక్కడ భారీ నిర్మాణాలు చేపట్టారు. అంతేకాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధాలు కొనసాగిస్తూ ఈ భూమిలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుతూ వందల కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చట్టాలను, అధికారులను లెక్కచేయకుండా సాగిస్తున్న ముఖీం అక్రమాలకు తాజా ఆపరేషన్‌తో ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మొత్తం 1,263 ఎకరాల్లో ఇప్పటికే నిర్మాణాలు జరిగిన ప్రాంతాన్ని మినహాయించి, ఖాళీగా ఉన్న 861 ఎకరాల భూమిని పూర్తిగా తన అధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

మండలం చేగొమ్మలో నూతనంగా నిర్మించిన గోదాము ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు దానిని బంగాళాఖాతంలో కలిపి, పారదర్శకమైన 'భూ భారతి' విధానాన్ని తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని, పండించిన సన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా రేషన్ ద్వారా రాష్ట్రంలోని పేదలకు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్ దత్ మరియు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలతప్పుతున్న క్రికెట్ స్టేడియాలు

మొదటి పేజీ తరువాయి

టీంలలో యాజమాన్యంతో పాటు పెద్ద పెద్ద వ్యాపారస్తులు బెట్టింగ్లకు పాల్పడుతున్నట్లుగా ఐపీఎల్లో జరుగుతున్న మ్యాచ్ నిర్వాహన తేడాలన్ని తేటగా తెలిసేలా చేస్తుందన్నారు.ఐపీఎల్ సీజన్ ప్రారంభమైనది మొదలుకొని షెడ్యూల్ విడుదలవుతున్న సందర్భంలో ఏ ఏ టీములకు ఏ ఏ టీములతో మ్యాచ్లు ఆడవలసి ఉంటుందో సీజన్ షెడ్యూల్సులను ముందస్తుగానే పసిగడుతున్న దళారులు రహస్య బెట్టింగ్లకు పాల్పడుతూ సామాన్యుల ఆస్తులను లాక్కుంటున్నారని ముఖ్యంగా యువత దుర్మార్గమైన బెట్టింగ్ వ్యాపారాలకు పాల్పడుతుండడం చట్టరీత్యా నేరమని తెలిసినప్పటికిని క్రికెట్ పిచ్చిని ప్రజలపై రుద్ది వ్యాపారాల రూపంలో వేల కోట్ల రూపాయల సంపాదిస్తున్న టీంల యాజమాన్యం ఐపీఎల్ క్రికెట్ సీజన్లను కేవలం డబ్బు సంపాదన కోసం మాత్రమే నడిపిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం అన్నారు.కొన్ని సందర్భాల్లో క్రీడాకారులతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుంటూ బెట్టింగ్లకు పాల్పడడం జరుగుతుండగా మరోవైపు దేశవ్యాప్తంగా ప్రపంచ దేశాల్లో స్థిరపడ్డ భారతీయులతో దేశంలో ఐపిఎల్ బెట్టింగ్ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని గతంలో వాటి వల్ల ప్రాణాలు పోగొట్టుకున్న యువకులు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా పోలీసు యంత్రాంగం క్రికెట్ బెట్టింగ్ లపై విపరీతమైన కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికి జోరుగా బెట్టింగులు సాగుతుండడం వాటిని నియంత్రించడం అనేది ఎవరి తరం కాలేకపోతుందని గుర్తు చేశారు.రహస్యంగానే కాకుండా బహిరంగంగా కూడా మ్యాచులు జరుగుతున్న సందర్భంలో ఫలానా టీం గెలుస్తుందని బెట్టింగులు వేయడం ఐపిఎల్ క్రికెట్ క్రీడను బదునంపాలు చేస్తుందని దీనిని బీసీసీఐ కూడా పసిగట్టలేకపోతుందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న సందర్భాల్లో భారత క్రికెట్ టీం మెరుగైన క్రీడను ప్రదర్శిస్తున్నప్పటికిని అత్యంత శక్తివంతమైన టీంగా ప్రపంచంలో గుర్తింపు పొందుతున్న భారత క్రికెట్ టీంను ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు కావలసినంత గౌరవ మర్యాదలు ఇస్తున్నప్పటికిని దేశంలో జరుగుతున్న ఐపీఎల్ నిర్వహణ విధానంలో బెట్టింగ్ వివాదాలతో దేశంలోని క్రికెట్ ప్రతిష్టకు ఎనలేని ఎదురు దెబ్బ తగులుతుందని తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రతి స్టేడియంలో స్టేడియం కెపాసిటీని బట్టి అధికారికంగా క్రీడా అభిమానులు రిజర్వ్ చేసుకున్న టికెట్లను మినహాయిస్తే మిగతా టికెట్లు అన్నీ బ్లాక్ ల రూపంలో అమ్మబడుతున్నాయని స్టేడియం బయట స్టేడియంలోపల అధికారికంగా విపరీతమైన బ్లాక్ టికెట్లు వ్యాపారాలు జరుగుతున్నప్పటికిని క్రీడాభిమానాన్ని తట్టుకోలేక ఎక్కువ సొమ్మును చెల్లించైనా మ్యాచ్లను వీక్షించాలని బ్లాక్లలో టికెట్లు కొనుక్కునే సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది అన్నారు.ఐపీఎల్ వేలంలలో క్రీడాకారులను కొనుగోలు చేయడం కోసం బ్యాంకులలో లోన్లు తీసుకుంటూ అన్నిటిలో యాజమాన్యాలు వాళ్ల వాళ్ల వ్యాపారాలకు జీఎస్టీ లను గాని ఐటీ లను గాని ఎగ్గొడుతున్నట్లుగా తెలుస్తుందన్నారు.ఒకవైపు దేశంలో పారిశ్రామికవేత్తల పరిశ్రమలు బ్యాంకులకు గాని ప్రభుత్వాలకు గాని చెల్లించాల్సిన అప్పుల రుణాలను మాఫీ చేయించుకుంటుండగా క్రికెట్ టీం లను కొనుగోలు చేసుకుంటున్న యాజమాన్యాలు క్రీడాకారులకు చెల్లించాల్సిన ఆర్థిక సొమ్ముతో పాటు ఫ్రాంచైజీ విషయాల్లో జరుగుతున్న ఆర్థిక నష్టాలను తప్పించుకోవడం కోసం ప్రభుత్వాలపై భారం వేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారని అలాంటిది క్రీడా స్ఫూర్తికి పూర్తి విరుద్ధమన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన క్రికెట్ అభిమానం పెరిగిపోతుండగా చిన్నపిల్లలు మొదలుకొని పెద్దవాళ్ల వరకు క్రికెట్ క్రీడను ఉన్నత స్థాయిలో ఆస్వాదిస్తున్నారన్నారు.మైదానంలో క్రికెట్ ఆడడం అనేది రోజువారి దినచర్యగా పెట్టుకుంటున్న ప్రజల సంఖ్య ఉన్నత స్థాయిలో పెరిగిపోతుందని అలాంటి ఆసక్తి వల్ల ఐపిఎల్ క్రీడకు ఎనలేని గుర్తింపు లభిస్తుందని దానిని ఐపీఎల్ నిర్వహకులు వ్యాపారాలకు వాడుకుంటున్నారని గుర్తు చేశారు.

### ఉప్పల్ స్టేడియంలో ఊహించని దందా..

భారతదేశవ్యాప్తంగా హైదరాబాదులోని ఉప్పల్ క్రికెట్ స్టేడియానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెలియజేస్తూ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ప్రతి మ్యాచ్ రాజకీయ ప్రభావంతో పాటు బ్లాక్ టికెట్ల దండ విపరీతంగా పెరిగిపోతుందని స్టేడియం మరమ్మతుల కోసం చేసే ఖర్చులలో సిబ్బంది శ్రమదోపిడిని వాడుకుంటున్నారని సంవత్సరాల తరబడి స్టేడియం కోసం పనిచేస్తున్న ఉద్యోగాలు జీవనోపాధికి నోచుకోలేని పరిస్థితుల్లో ఉంటున్నారని వాళ్ళందరికీ ఆర్థికంగా చేయూతని ఇవ్వాల్సిన బాధ్యత ఐపీఎల్ మ్యాచ్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలకు తప్పకుండా ఉంటుందని గుర్తు చేశారు.ఉప్పల్ స్టేడియంలో అధికార వర్గం కూడా బ్లాక్ టికెట్ల దందాకు పాల్పడుతున్నారని తెలంగాణ సమాజంలో విపరీతమైన విమర్శలు తలెత్తబడుతున్నాయని తెలిపారు.ఉప్పల్ స్టేడియం నిర్వాహణలో అధికారుల పాత్ర హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పాత్రలు తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయని రాజకీయాల ప్రభావంతో బ్లాక్ టికెట్ల దందా నడుస్తుందని జోరుగా ప్రచారం సాగుతుండగా అసోసియేషన్ పేరు చెప్పుకొని మ్యాచ్ జరుగుతున్న ప్రతి సందర్భంలో స్టేడియం బయట విపరీతమైన బెట్టింగ్ వ్యాపారాలు జరుగుతున్నందున ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ప్రతి మ్యాచ్లో భిన్న ఫలితాలు వస్తున్నాయని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి గత కొన్ని సంవత్సరాలుగా ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లలో ఆట ప్రభావం క్రీడా ప్రేక్షకులను ఏమాత్రం ఉత్తేజ పరచలేకపోతుందని దానికి పూర్తి కారణం బెట్టింగ్ వ్యాపారాల జోరు పెరగడమేనని గుర్తు చేశారు.అన్నిటికన్నా ప్రధానంగా ఉప్పల్ స్టేడియం కోసం సంవత్సరాల తరబడి పని చేస్తున్న కార్మికుల జీవితాలు బాగుపరచడంలో అసోసియేషన్ గాని ఐపిఎల్ క్రికెట్ టీంల యాజమాన్యాలు గానీ ప్రభుత్వాలు గానీ ఒకింత చొరవ తీసుకోకపోవడం ఎంతో బాధాకరం అన్నారు.కేవలం కార్మికులు ఎంతో కష్టంతో మైదానాన్ని సిద్ధపరచడం వల్లనే చక్కటి మ్యాచీలకు వేదికగా నిలుస్తున్న ఉప్పల్ స్టేడియానికి కలవస్తుందని దానితోపాటు అత్యంత విలువైన సొమ్ము వస్తుందని అన్నిటికన్నా క్రికెట్ వ్యాపారం నడుస్తుందని గుర్తు చేస్తూ కష్టంతో పని చేసిన కార్మికులను ఆదుకొని తీరాల్సిందే అంటూ అన్ని రకాల పెద్దలు దాతల రూపంలో సాయం చేసిన కార్మికుల కుటుంబాలు బాగుపడతాయని గుర్తు చేశారు.రాష్ట్రంలో పెరిగిపోతున్న క్రికెట్ బెట్టింగ్ దందాను అన్ని జిల్లాల వారీగా కట్టడి చేసి నిజమైన క్రికెట్ కొనసాగించబడుటకు మార్గదర్శకాలను సిద్ధం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పోలీసు యంత్రంగాలకు ఉందని తెలుపుతూ ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నో బెట్టింగ్ కేసులను చేదిస్తున్నారని ఇంకా కఠినంగా వ్యవహరించడం వల్ల బెట్టింగ్ దందాను పూర్తిగా నిర్మూలిస్తే నిజమైన క్రికెట్ను క్రీడా ప్రేక్షకులు ఆస్వాదించగలరని మనస్ఫూర్తిగా తెలిపారు.

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

### విద్యాహక్కు చట్టం అమలును తుంగలోకి తొక్కుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలు
### ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్య హక్కు చట్టం అమలు తుంగలోకి తొక్కుతూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున మండిపడ్డారు శనివారం రోజున వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవన్ లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు గూడా సాయిరాం అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో 2026- 27 సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు ముసుగులో ఫీజుల మోత మోగిస్తున్నారని అన్నారు ప్రతి విద్యా సంవత్సరం విద్యాసంస్థల పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థులు చదువును సంతలో సరుకుగా మార్చేస్తున్నాయని అన్నారు కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పోయి కార్పొరేటు విద్యాసంస్థను ప్రారంభించడం సిగ్గుచేటు అని అన్నారు ఒకపక్క ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు చేరకూడదు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని చెప్పినప్పటికీ దాన్ని అధికారులు పాటించకపోగా విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు విద్యాశాఖ మంత్రిని తన దగ్గర పెట్టుకొని వివిధ వ్యవస్థను ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలకు ధారాధత్వం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు విద్యాహక్కు చట్టం సెక్షన్-6 నిబంధన ప్రకారం అడ్మిషన్లు జరగాలి కానీ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ ఫీజులను నియంత్రణకై అన్ని ఉత్తర్వులు ఉన్నా గాని ఆచరణలో అవన్నీ శూన్యం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాగే ద్వంద వైఖరిని వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలకు అప్ప చెబుతున్నారని అన్నారు కాబట్టి తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థుల సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్ రాకేష్ విష్ణువర్ధన్ ఉపాధ్యక్షులు మహేష్ కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు అరవింద్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

## జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

**జగిత్యాల, జై భీమ్ న్యూస్**



జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

# సామాజిక సంస్కరణ వాది పూలే జయంతి ఘనంగా నిర్వహణ

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్ర ప్రాంగణంలోని పూలే విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. కేయూ బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బొడిగ సతీష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ, పూలే గొప్ప సామాజిక సంస్కరణ వాదిగా నిలిచారని తెలిపారు. సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన సాధనంగా భావించిన పూలే, ముఖ్యంగా నిమ్నవర్గాలు మరియు మహిళలకు విద్య అందించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, పూలే ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య వెంకటరామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ అనిత రెడ్డి, డాక్టర్ చిర్ర రాజు, క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, హాస్టల్ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, విభాగాధిపతులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి, రిటైర్డ్ ఉద్యోగ సంఘం బాధ్యులు ఆచార్య సదానందం, ఆచార్య సారంగపాణి, ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఎస్సీ-ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ రాజు, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, బోధనా, బోధనేతర సిబ్బంది,



విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ వందన సమర్పణ చేశారు.

# పరకాల 11వ వార్డు సమస్యలపై ప్రజల ఆవేదన





### పట్టించుకునే నాధుడు ఎవరూ?

**పరకాల / జై భీమ్ న్యూస్:**

పరకాల పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో నెలకొన్న పలు సమస్యలను పట్టించుకునే వారు లేరని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్, తాగునీటి సరఫరా, ఎలక్ట్రికల్ నిర్వహణ వంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందడం లేదని వారు ఆరోపిస్తున్నారు. వారానికి రెండు రోజులు నిర్వహించాల్సిన దోమల నివారణ ఫాగింగ్, కాలువలలో స్ప్రే వంటి కార్యక్రమాలు నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేసవి మండుటెండల్లో రెండు రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతుండగా, ఆ నీరు కూడా సరిగా రాకపోవడం మరింత కష్టాలు తెస్తోందని పేర్కొన్నారు. గత 20 రోజులుగా మెయిన్ పైప్ లీకేజీ సమస్య కొనసాగుతున్నప్పటికీ, దానిపై ఎవరూ స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవల ఎన్నికైన కౌన్సిలర్ అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు వార్డు వైపు చూడలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లినా స్పందన లేదని తెలిపారు. ఇకపోతే, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, బోర్‌బావుల మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీల నివారణపై దృష్టి పెట్టాలని ఆదేశించినప్పటికీ, అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి 11వ వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు సంపత్, శారద, సాంబయ్య, సంతోష్, ఎల్లయ్య, సమ్మయ్య, వీరన్న, రాజయ్య, గంగ, లక్ష్మి, భద్రయ్య, రాధ తదితరులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# జయగిరి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం నిలిచిపోయింది





### గ్రామస్తుల ఆవేదన

**హన్మకొండ జిల్లా/ హసన్‌పర్తి, 11 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం (సబ్ సెంటర్) జయగిరి గ్రామంలో నిర్లక్ష్యానికి గురై అర్ధాంతరంగా నిలిచిపోయింది. 2023లో గత ప్రభుత్వం ఘనంగా శంకుస్థాపన చేసి భవన నిర్మాణాన్ని ప్రారంభించింది. ప్రారంభ దశలో పిల్లర్లు నిర్మించి, స్లాబ్ వరకు పనులు పూర్తి చేసినప్పటికీ, ఆ తరువాత గోడల నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. దీంతో భవనం అసంపూర్తిగా ఉండిపోగా, ప్రజలకు అందాల్సిన వైద్య సదుపాయాలు ఆలస్యం అవుతున్నాయి. భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో, ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం కిరాయి రేకుల గదిలోనే నడుస్తోంది. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఈ గదిలోనే వైద్య సిబ్బంది సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సరైన గదులు, మంచినీటి సదుపాయం, శుభ్రత, నిల్వ సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలు లేకపోవడంతో వైద్య సేవలు అందించడం కష్టంగా మారింది. ఈ కేంద్రానికి జయగిరి గ్రామంతో పాటు సమీప గ్రామాల నుంచి కూడా ప్రజలు చికిత్స కోసం వస్తున్నారు. రోజుకు సుమారు 20 నుంచి 30 మంది రోగులు ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తుండగా, ఇలాంటి తాత్కాలిక పరిస్థితుల్లో సేవలు అందుకోవడం వారికి ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో రేకుల గది లోపలికి నీరు చొరబడడం, వేసవిలో తీవ్రమైన వేడి, చలికాలంలో చలి ప్రభావం వంటి సమస్యలు రోగులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ప్రారంభించిన పనులను మధ్యలోనే వదిలేయడం తగదని మండిపడుతున్నారు. కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చు చేసి నిర్మాణం ప్రారంభించి, దాన్ని పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోందని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో జయగిరి గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పునఃప్రారంభం చేయించాలని కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్థలాన్ని పరిశీలించి, నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రజలకు అత్యంత కీలకమైనవిగా ఉండగా, ఇలాంటి కేంద్రం నిర్లక్ష్యానికి గురికావడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, జయగిరి ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత

**ఏటూరునాగారం ఏప్రిల్ 11: జైభీమ్ న్యూస్**

ఏటూరు నాగారం మాజీ సర్పంచ్ మాడుగురి పోతురాజు కుమారుడు సుధాకర్ సునీత దంపతుల కుమార్తె సౌమ్యశ్రీ సాహుల్ వివాహ కార్యక్రమానికి హనుమకొండ పొద్దుటూరి జువెల్ గార్డెన్ లో హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఈ కార్యక్రమంలో ఎండి వలీ బాబా కాకులమర్రి ప్రదీప్ రావు మాజీ జెడ్పిటిసి రఘు , కృష్ణారెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ చుంచు నాగరాజు శ్రీధర్ రామనాథం ఎర్రబెల్లి మనోహర్ రావు భాస్కరరావు శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ములుగు రోడ్డు / జై భీమ్ న్యూస్ :**

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న పూలే గారి విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద , చాహత్ బాజ్ పాయ్ హాజరై పూలే గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు





**ములుగు రోడ్డు / జై భీమ్ న్యూస్ :**

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న పూలే గారి విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద , చాహత్ బాజ్ పాయ్ హాజరై పూలే గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పింగిళి కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు!



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో శనివారం రోజున ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, మహారాష్ట్రకు చెందిన జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కుల వ్యతిరేక ఉద్యమకారుడు. స్త్రీ విద్య, దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కృషి చేశారని, అంటరానితనం నిర్మూలనకు, మహిళా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అద్వితీయమని.కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామా రత్నమాల, అధ్యాపకులు డా. కె. శ్రీనివాస్, డా. రాజిరెడ్డి, యుపియస్సీ అబ్సర్వర్ యస్.యస్ బిచ్, డిప్యూటీ తహసీల్దార్ భాస్కరమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలు జయప్రదం చేయండి

**పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు**

**కె.యు.లో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ**



**(కాకతీయ యూనివర్సిటీ జై భీమ్ న్యూస్)**

ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత, ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను నేటి నుండి 14 వరకు అన్ని విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశంలో రోజురోజుకు కుల, మతోన్మాద ఫాసిజం పెట్రేగిపోతుందని, పౌరుల ప్రజాస్వామిక హక్కులను, ప్రశ్నించే గొంతులను నిరంకుశంగా అణచివేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, ప్రగతిశీల భావజాల వ్యాప్తికై కృషి చేయాలన్నారు. శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఉచితంగా ,నాణ్యమైన సమాన విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్- హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య,ఉపాధ్యక్షులు పి.అనూష, సహాయ కార్యదర్శి గణేష్, నాయకులు నాగరాజు, చందన, లావణ్య,కావేరి,మమత, శ్రీకాంత్, అరుణ్, నాగేందర్, చందు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే

**ఘనంగా 199వ జన్మదిన వేడుకలు**

**పండ్ల పంపిణీ, మజ్జిగ వితరణ**





**వరంగల్, 11 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

వెనుకబడిన తరగతుల ప్రజల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు ఎప్పటికీ మరువలేనివని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చీర భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 199వ జన్మదిన వేడుకలకు మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లు మరియు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మరుపల్ల రవి, ఆనాటి కాలంలో కుల వివక్షలు, భూస్వామ్య అణచివేతలు తీవ్రంగా ఉన్న సమయంలో సమాజంలో సమానత్వం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడారని తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. నేటి యువత పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విగ్రహ కమిటీ అధ్యక్షులు చీర భరత్ కుమార్ మాట్లాడుతూ, శతాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాలు మరియు మహిళల విముక్తి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే అని అన్నారు. విద్యనే సమానత్వానికి ఆయుధంగా భావించి, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించిన తొలి సంస్కర్తలలో ఆయన ఒకరని పేర్కొన్నారు. మహిళల విద్యాభివృద్ధికి మార్గం సుగమం చేసి, సమాజంలో న్యాయం, సమానత్వం స్థాపనకు పూలే పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాచర్ల దీన్ దయాల్, మాచర్ల చెన్నారావు, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, శెట్టి మోహన్, పోలేపాక రాజన్ బాబు, చీర రమేష్, తౌటం నరసింహ, కళ్యానపు వెంకటేశ్వర్లు, గోనె మధు, మంద బాబు, మేకల లింగమూర్తి, అడుప శ్యామ్, ఆకుతోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయాన్ని విస్మరించి అంతరాలను పెంచుతున్న పాలకులు

**వర్గ సామాజిక పోరాటాలే దోపిడికి ప్రత్యామ్నాయం**

**ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి**

**ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి**



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

సామాజిక ఆర్థిక అంతరాలను పెంచి పోషించే మనువాద భావజాలంతో విధానాలను రూపొందిస్తూ పెట్టుబడిదారులకు పాలకులు ఊడిగం చేస్తూ సామాజిక న్యాయాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈరోజు మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ములుగు రోడ్డు లో ఉన్న జ్యోతి రావు పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి దళితులకు మహిళలకు చదువు హక్కుగా ఉండాలని ఆచరణలో తన భార్యని మొదటి పంతులమ్మగా తీర్చిదిద్ది పాఠశాల నెలకొల్పి మహిళలకు దళితులకు చదువు నేర్పించిన గొప్ప సాంఘిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని జమీందారులకు వ్యతిరేకంగా రైతులను కూడగట్టి హక్కుల కోసం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు పూలే అని మనుషుల మధ్య కుల మత ప్రాంత విభేదాలు లేకుండా సమాన హక్కులతో జీవించాలని పరితపించిన సామాజిక యోధుడు పూలే అని ఆయన త్యాగాలు ఆదర్శాలు నేటి తరాలకు ఎంతో అనుసరణీయమని పేర్కొన్నారు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మనువాద భావజాలాన్ని చాప కింద నీరులా వ్యాపింప చేస్తూ రాజ్యాంగాన్ని నీరుగార్చి కులమత ప్రాంత విభేదాలను రెచ్చగొట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తూ ప్రజా సమస్యలను విస్మరించి పాలన కొనసాగిస్తూ అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంతరాలు లేని సమాజం నిర్మించడానికి సామాజిక వర్గ పోరాటాలను బలోపేతం చేసి ప్రత్యామ్నాయని చూపాలని అందుకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక ప్రజా సంఘాల కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డీ హంస రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓధయ్య, మంద భద్రయ్య నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి ఎన్నిక

**ఏటూరునాగారం ఏప్రిల్ 11: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఈసం యాదయ్య గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు చందా లింగయ్య దొరగారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కట్టడం ద్వారా భద్రాచలం నుండి ఏటూరు నాగారం వరకు ముంపు జరిగే ప్రమాదం ఉంది. దీనిని వల్ల ఆదివాసి ప్రాంతాలు నీటి ముంపుకు గురయ్య ప్రమాదం ఉన్నది. దీనిని ప్రభుత్వాలతో మాట్లాడి మన రక్షణ కొరకు పాటుపడాలని కోరారు.
భారతదేశవ్యాప్తంగా జనగణన జరుగుతా ఉంది. వివిధ రాష్ట్రాల ఆదివాసీలు తమకు ప్రత్యేక కాలం మరియు రిలీజియన్ గుర్తించాలని ఉద్యమాలు చేస్తున్నారు. కనుక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి తెగలకు ప్రత్యేక కాలము మరియు రిలీజియన్ ను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎందుకంటే ఆదివాసీలకు ప్రత్యేకమైన మత ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు హిందూ సంస్కృతికి భిన్నంగా ఉంటాయి. కాబట్టి వీరికి ప్రత్యేకకాలం ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. కోయ భాషను అంతరించిపోతున్న భాషగా గుర్తించి దీనిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ఆదివాసి ప్రాంతాలలో 80 వేల నుండి లక్ష ఓటర్లు ప్రామాణికంగా తీసుకొని నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరారు.
అనంతరం నూతన భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితిని ఎన్నిక చేయడం జరిగింది.



1. ఈసం యాదయ్య జిల్లా కన్వీనర్
2. చందా మహేష్ కో-కన్వీనర్
3. కాపుల సమ్మయ్య కో-కన్వీనర్
4. ఈసం రాజు కో-కన్వీనర్
5. తోలెం సుధాకర్ కో-కన్వీనర్
6. గాలి సమ్మయ్య కో-కన్వీనర్
7. ఇండ్ల సమ్మయ్య కో-కన్వీనర్
8. నల్లబోయిన లక్ష్మణ్ రావు కో-కన్వీనర్
9. పాయం కోటేశ్వర రావు కో-కన్వీనర్
10. ఆక తిరుమల రావు కో-కన్వీనర్
11. తోలెం సౌమ్య కో-కన్వీనర్
12. ఇర్ప అరుణ కో-కన్వీనర్
13. సువర్ణపాక వెంకటరత్నం కో-కన్వీనర్
14. పూనెం సందీప్ కో-కన్వీనర్
15. కొమరం లక్ష్మీకాంత కో-కన్వీనర్

ఈ యొక్క కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య తుడుందెబ్బ జాతీయ కన్వీనర్, పోడెం బాబు తుడుందెబ్బ జాతీయ నాయకులు, పొడుగు శ్రీనాథ్ భారత రాజ్యాంగ ఆదివాసి హక్కుల పరిరక్షణ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, పాయం సత్యనారాయణ గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, కబ్బాక శ్రావణ్ కుమార్ తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొదెం కృష్ణ ప్రసాద్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, గొప్ప వీరయ్య డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, బొల్లం సారయ్య నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర నాయకులు, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, వర్ష శ్రీను తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఈసం రాజు డోలుదెబ్బ జిల్లా అధ్యక్షులు, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, గొగ్గల రామకృష్ణ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి,కాపుల సమ్మయ్య తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, పొడెం శోభన్ తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి,వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శి తాటి నీలాద్రి, మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు తదితరులు గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తాటి సునీల్, చాలా హరిబాబు, చీమల నాగభూషణం, జబ్బ నరేష్, మన్యసీమ మహిళ నాయకులు వాగబోయిన లావణ్య, పడిగ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ నియంత్రణతోనే ప్రజల ఆరోగ్య రక్షణ

**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హన్మకొండ, 11 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజల ఆరోగ్య రక్షణలో ఔషధ నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ఔషధ విక్రేతలు, ఫార్మసిస్టులు, మెడికల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో ఔషధాల సరైన వినియోగంపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే మందులు వాడాలని, ముఖ్యంగా యాంటీబయోటిక్స్‌ను స్వేచ్ఛగా వినియోగించకూడదని హెచ్చరించారు. అలా చేయడం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని పరిస్థితులు తలెత్తుతాయని తెలిపారు. నకిలీ మందులపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, మందుల ప్యాకింగ్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969ను సంప్రదించాలని, మత్తు పదార్థాల అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే 1908కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో నిపుణులు షెడ్యూల్ హెచ్, హెచ్ 1 ఔషధాల నియంత్రణ, అలవాటు కలిగించే మందుల దుర్వినియోగం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ నివారణ, మెడికల్ షాపుల లైసెన్సింగ్ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల ప్రపంచ సమ్మేళనం






**నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**(కేయూ జై భీమ్ న్యూస్)**

శనివారం (ఏప్రిల్ 11) విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ బి. రమ అధ్యక్షతన నిర్వహించిన "కంప్యూటర్ సైన్స్ విభాగ పూర్వ విద్యార్థుల సమ్మేళనం"లో ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతి విద్యార్థికి యూనివర్సిటీతో బలమైన అనుబంధం ఉంటుందని, యూనివర్సిటీ విద్యతోనే వ్యక్తిత్వ పరివర్తన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మానవ మెదడుకు అపారమైన శక్తి ఉందని చెప్పారు. ప్రస్తుతం పూర్వ విద్యార్థుల భావనలో మార్పు వచ్చిందని, వారు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా తమ సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ర్ ) నిధుల ద్వారా కూడా సహకరించాలని సూచించారు. అలాగే ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ మార్పు తీసుకురావాలని, ఇతర బ్యాచ్‌ల విద్యార్థులతో నెట్వర్క్ ను నిర్మించుకోవాలని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి బలమైన పూర్వ విద్యార్థుల సమూహం ఉందని, వారు నేటి తరం విద్యార్థులకు అన్ని విధాలుగా తోడ్పడాలని సూచించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను రూపొందిస్తున్నామని, కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును ఆపలేదని, విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ కే-హబ్‌ను తెలంగాణ రాష్ట్ర టీ-హబ్‌తో అనుసంధానించామని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున స్టార్టప్‌లు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ఈ దిశగా కంప్యూటర్ సైన్స్ పూర్వ విద్యార్థులు ముందడుగు వేయాలని, విభాగంలో మౌలిక వసతులు, భవన నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, 30 సంవత్సరాల క్రితం కలగా మొదలైన ఈ విభాగం అనేక మంది విద్యార్థులను కంప్యూటర్ రంగంలో నిలబెట్టిందన్నారు. గత స్మృతులు అభినందనీయమని, పూర్వ అధ్యాపకులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్.ఎస్.వి.ఎన్. శర్మ మాట్లాడుతూ, ప్రారంభ దశలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎదిగిన విభాగాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి వైస్ ఛాన్సలర్లు ఆచార్య కే. వెంకట్రామయ్య, డాక్టర్ కే. జయశంకర్ సేవలను స్మరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగ విద్యార్థులు ఉన్నారని, పూర్వ విద్యార్థులు ప్రాంగణ నియామకాల కోసం ముందుకు రావాలని కోరారు. మరొక విశ్రాంత ఆచార్యుడు ఆచార్య ఎ. సదానందం మాట్లాడుతూ, విభాగ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. పీజీ డిప్లొమా కోర్సుగా ప్రారంభమైన విభాగం నేడు డాక్టరల్ స్థాయికి ఎదిగిందన్నారు. యూనివర్సిటీకి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని, "పే బ్యాక్ టు యూనివర్సిటీ" భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విభాగ అధిపతి డాక్టర్ బి. రమ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా విభాగం తన రజతోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. 2001లో ప్రారంభమైన ఈ విభాగం నుండి అనేక బ్యాచ్‌లు బయటకు వెళ్లాయని తెలిపారు. 2017లో పూర్వ విద్యార్థుల సమావేశానికి శ్రీకారం చుట్టి, అనంతరం ఆన్‌లైన్‌లో కూడా నిర్వహించామని చెప్పారు. విభాగ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరమని, నెట్‌వర్క్ బలోపేతం చేయాలని సూచించారు, ఎన్.ఈ.పి. అనుగుణంగా సిలబస్ మారుతుంది అని అన్నారు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ డి. రమేష్ మాట్లాడుతూ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపొందిస్తున్నామని, ప్రతి మూడు సంవత్సరాలకు మార్పులు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఒకసారి కలుసుకుని పాత స్మృతులను.నెమరువేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి. కిరణ్, ఆర్. రవికుమార్, డాక్టర్ వెంకట్, కిరణ్ జైన్, మహేష్, కౌశిక్, అనిల్ కుమార్ తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో ఫోటోలు దిగుతూ, విభాగాన్ని సందర్శించి పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సలోని, డాక్టర్ నీలిమ, పూజితతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్త్ వీక్‌లో డ్రగ్స్‌కు నో

**సెయింట్ జాన్ నర్సింగ్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు**




**ఎల్లాపూర్, 11 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌లోని సెయింట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో "యాక్షన్ ప్లాన్ హెల్త్ వీక్" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడం, మాదకద్రవ్యాల వినియోగంపై అప్రమత్తత కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. డ్రగ్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డేస్‌ను పురస్కరించుకుని "సే నో టు డ్రగ్స్ -- యెస్ టు లైఫ్", "బ్రేక్ ది చైన్ ఆఫ్ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్", "ప్రొటెక్ట్ అవర్ మెడిసిన్ -- ప్రొటెక్ట్ అవర్ ఫ్యూచర్" వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ క్విజ్, ఎస్సే రైటింగ్, ఎలాక్యూషన్, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు చైర్మన్ పంజాల శంకరయ్యతో పాటు బోధన సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పంజాల శంకరయ్య మాట్లాడుతూ, నేటి సమాజంలో చిన్న చిన్న అనారోగ్య సమస్యలకే మందులను అధికంగా వినియోగించడం ప్రమాదకరమని పేర్కొన్నారు. వైద్యుల సలహా మేరకే మందులు వాడాలని సూచిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతిరోజూ శారీరక వ్యాయామం, యోగా చేయడం ద్వారా శరీర ధృడత్వం పెరిగి రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని వివరించారు. యోగా మనసుకు ప్రశాంతతను అందించి ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే "ధర్మో రక్షతి రక్షితః" అనే నానుడిని ప్రస్తావిస్తూ ప్రకృతిని కాపాడితే మన ఆరోగ్యం కూడా రక్షితమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ప్రకృతి సంపదపై అధిక దోపిడీ జరుగుతుండటం ఆందోళనకరమని, దీనిపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యువతలో పెరుగుతున్న డ్రగ్స్, స్మోకింగ్, ఆల్కహాల్ వినియోగంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అలవాట్లు వారి భవిష్యత్తును చీకటిలోకి నెడతాయని హెచ్చరిస్తూ, యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. డ్రగ్స్ అనే మహమ్మారిని అరికట్టేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోటీలలో ఎలాక్యూషన్ విభాగంలో అన్విత, జెస్మియా, సాయి కృష్ణ; పెయింటింగ్‌లో జెస్మియా, అంజలి, అంజనాలు; ఎస్సే రైటింగ్‌లో ప్రసన్న, సోమ్య, రిషిత విజేతలుగా నిలిచారు. క్విజ్ పోటీలో ప్రత్యూష అండ్ గ్రూప్ (పూజిత, సింధు, లేఖని, మానస) మరియు అనిత అండ్ గ్రూప్ విజేతలయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో పాటు, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**మంద కుమార్ మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు**

**(కేయూ జై భీమ్ న్యూస్)**

అసోసియేట్ ప్రొఫెసర్ పొదేటి శ్రీనివాస్ హాస్టల్ డైరెక్టర్ నేడు కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య ప్రాగణం వద్ద మీఖీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా మంద కుమార్ మాదిగ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్యా ద్వారానే మార్పు సాధిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, కేయూ నేతలు మంద భాస్కర్ మాదిగ, డా.. వడ్డేపల్లి మధుకర్ మాదిగ, అడ్డూరి గణేష్ మాదిగ, పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు...



# ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర: ఏబీవీపీ ఆరోపణలు

**హనుమకొండలో ప్రెస్‌మీట్ - విద్యార్థుల తరపున ఉద్యమానికి పిలుపు**



**హన్మకొండ, 11 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు అమలులో ఉన్న "ఫీజు రీయింబర్స్మెంట్ పథకం"ను ఎత్తివేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ ఆరోపించారు. హనుమకొండలోని బాలసముద్రం ప్రాంతంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించిన సమయంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం వల్లనే, విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చర్య ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేపట్టిందని, పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, లా వంటి కోర్సులు పూర్తి చేసి దేశ, విదేశాల్లో స్థిరపడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం రూ.10,000 కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని, అడ్మిషన్ సమయంలో ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుందనే నమ్మకంతో విద్యార్థులు చేరుతున్నారని అన్నారు. విద్యపై ప్రభుత్వం చేసే ఖర్చు దేశాభివృద్ధికి పెట్టుబడి అని, దీనిని ఉచిత పథకంగా చూడకూడదని సుజిత్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, వెంటనే బకాయిలు విడుదల చేసి పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని ఆరోపిస్తూ, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజం ఈ విషయంపై స్పందించాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థులతో విరోధంగా వ్యవహరించిన ఏ ప్రభుత్వం ఎక్కువకాలం నిలబడలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కన్వీనర్ దూళిపూడి హరిచరణ్‌తో పాటు రాహుల్, నవీన్, అభిలాష్, సిద్ధు, శ్రీశైలం, వెంకటేష్, ఉదయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యార్థులతో బడిబాట - ఉపాధ్యాయుల నిర్లక్ష్యంపై విమర్శలు

**ప్రభుత్వ బడిబాటకు ప్రైవేట్ విద్యార్థులా?**
**ఫోటోలకే పరిమితమైన కార్యక్రమంపై తీవ్ర విమర్శలు**



**హసన్‌పర్తి, ఏప్రిల్ 11, 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమం హసన్‌పర్తి మండల కేంద్రంలో లక్ష్యానికి విరుద్ధంగా కేవలం ప్రదర్శనకే పరిమితమైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడం, తల్లిదండ్రులకు ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అయితే, స్థానికంగా ఈ కార్యక్రమం సక్రమంగా అమలు కాకుండా ఫోటోలకే పరిమితమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల చేరికపై అవగాహన కల్పించాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, కార్పొరేటర్ నివాసం ముందు నుంచి వెళ్తున్న ప్రైవేట్ పాఠశాల (సెయింట్ మేరీస్ హైస్కూల్) విద్యార్థులతో ఫోటోలు దిగుతూ కార్యక్రమాన్ని ముగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధమైన చర్యలు బడిబాట అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన ఉపాధ్యాయులు తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించడం వారి పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తున్నదని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనఱ విద్యతో పాటు పలు ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ, వాటిపై తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడమే కాకుండా ఉచిత విద్యా వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను వివరించి విద్యార్థుల చేరికలను పెంచేందుకు కృషి చేయాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బడిబాట కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితం కాకుండా, నిజమైన లక్ష్యాన్ని సాధించేలా మారాలని వారు కోరుతున్నారు.

## హైదరాబాద్ ఓఆర్ఆర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ శివార్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డుపై వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను పాతబస్తీకి చెందిన అబ్దుల్ సోహెద్ (20), షేక్ సాహిల్ (17)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నారు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కృష్ణలంకలో అమానుషం..

**పబ్లిక్ టాయిలెట్‌లో పసికందును వదిలివెళ్లిన మహిళ**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

విజయవాడలో ఓ అమానుష ఘటన తీవ్ర కలకలం రేపింది. కన్నపేగు బంధాన్ని మరిచిన ఓ మహిళ, ముక్కుపచ్చలారని పసిబిడ్డను పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లిపోయింది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో వెలుగు చూసిన ఈ సంఘటన స్థానికంగా అందరినీ కలిచివేసింది. వివరాల్లోకి వెళితే... కృష్ణలంకలోని పబ్లిక్ టాయిలెట్‌కు ఓ మహిళ తన బిడ్డతో వచ్చింది. లోపలికి వెళ్లాక, పాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు ఓ బకెట్‌ను అడ్డుగా పెట్టి అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేసేందుకు వెళ్లిన శానిటరీ సిబ్బంది పాప ఏడుపు విని చూడగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కృష్ణలంక పోలీసులు పసికందును వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళ ప్రయాణించిన ఆటోను గుర్తించి, డ్రైవర్‌ను విచారించారు. ఆమె ఆటోలో వచ్చి, పాపను వదిలేశాక నేరుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లి ఓ రైలు ఎక్కి పారిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ మహిళ ఎవరు? ఆమె సొంత బిడ్డేనా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు గాలిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## టీడీపీ క్యాడర్‌తో చంద్రబాబు కాఫీ కబుర్లు



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు. క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటం టెక్నాలజీతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తాం" అని వెల్లడించారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని, తమ ప్రభుత్వం ఛార్జీలను తగ్గిస్తోందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోగా, తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి తెలిపారు. సమగ్ర నీటి నిర్వహణ ద్వారా ప్రాజెక్టులను నింపామని, మే 15 నాటికే పంటలకు నీరు అందిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి కులానికి దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు.

## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది: గుడివాడ అమర్నాథ్

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఎంపీ డా. కడియం కావ్య**
**పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు**
**మహిళల అభివృద్ధికి పూలే సేవలు చిరస్మరణీయం**
**విద్యా విస్తరణకు మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**ములుగు రోడ్డు / జై భీమ్ న్యూస్ :**

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. పూలే 200వ జయంతి సందర్భంగా ములుగు క్రాస్ రోడ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలో కొత్త మార్గాలను చూపించిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక కులగణనను విజయవంతంగా నిర్వహించిందని ఎంపీ తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అంశాలను సమగ్రంగా పరిగణలోకి తీసుకుంటూ సర్వే చేపట్టినట్లు చెప్పారు. సేకరించిన డేటాను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా "తెలంగాణ మోడల్" దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని దేశవ్యాప్తంగా కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సింగర్ మంగ్లీపై కేసు నమోదు

**సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయ్యింది. మైక్రో ఫైనాన్స్ పేరిట రూ.10 కోట్ల మోసం చేసిందనే ఆరోపణలపై**
**పంజాగుట్ట పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. తన దగ్గర రూ.10 కోట్లు తీసుకుని మంగ్లీ మోసం చేసిందని, అడిగితే శవం కూడా దొరకకుండా చేస్తానని బెదిరించిందని ఓ వ్యక్తి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.**



**హైదరాబాద్ పంజాగుట్ట (జై భీమ్ న్యూస్)**

దాదాపు 150 మందిని మోసం చేశారని, మంగ్లీ సోదరుడు కూడా ఈ కుట్రలో భాగమని బాధితుడి ఆరోపించాడు. మంగ్లీతో తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగ్లీతో పాటు ఆమె సోదరుడు మరో ముగ్గురిపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.సింగర్ మంగ్లీ ఇప్పుడు చిక్కుల్లో పడ్డారు. పెట్టుబడుల పేరుతో సామాన్యులను మోసం చేయడమే కాకుండా.. బాధితుల తరపున పోరాడుతున్న న్యాయవాదిని బెదిరించారనే ఆరోపణలపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితులు, పోలీసుల సమాచారం ప్రకారం.. మంగ్లీ, ఆమె సోదరుడు శివ, మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీగా నిధులు వసూలు చేసినట్టు తెలుస్తోంది. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బ తీసుకున్నట్లు సమాచారం. అయితే.. కాలం గడుస్తున్నా లాభాలు ఇవ్వకపోగా.. అసలు డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు ఆందోళన చెందారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు.బాధితుల తరపున ఆయన ఈ వ్యవహారంపై స్పందించడంతో అసలు గొడవ మొదలైంది. బాధితులకు చెల్లించాల్సిన డబ్బుల విషయంలో న్యాయవాది నిలదీయగా.. మంగ్లీ, ఆమె బృందం నుంచి బెదిరింపులు ఎదురైనట్లు తెలుస్తోంది.సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు శివ, దర్శకుడు వేణు ఊడుగుల తనకు ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించారని న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని వారు హెచ్చరించారని.. ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. ఈ బెదిరింపుల వ్యవహారంలో దర్శకుడు వేణు ఊడుగుల పాత్ర కూడా ఉందని న్యాయవాది పోలీసులకు తెలిపారు. న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదును స్వీకరించిన పంజాగుట్ట పోలీసులు.. ప్రాథమిక విచారణ అనంతరం మంగ్లీ, శివ, వేణు ఊడుగుల, ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని న్యాయవాది కోరడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ జరిపి నిజానిజాలను నిర్ధారిస్తామని పోలీసులు తెలిపారు. సింగర్ మంగ్లీ ఇటీవల కూడా ఓ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే.పాన్ ఇండియా చిత్రం 'కె డి : ది డెవిల్'?లో మంగ్లీ పాడిన 'సర్కే చునార్ తేరి సర్కే' అనే సాంగ్ లిరిక్స్ నెట్టింట పెను దుమారం రేపాయి. ముఖ్యంగా హిందీ వర్షన్ పాటలోని కొన్ని పదాలు అభ్యంతరకరంగా ఉన్నాయంటూ నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో, మేకర్స్ వెంటనే స్పందించి ఆ పాటను యూట్యూబ్ నుండి తొలగించారు.ఈ వివాదంపై సింగర్ మంగ్లీ బహిరంగ క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఆమె ఒక సుదీర్ఘ పోస్టు షేర్ చేస్తూ.. జరిగిన పొరపాటుకు క్షమాపణలు చెప్పారు."నేను ఎప్పుడూ ప్రజల మనోభావాలను గౌరవిస్తాను. అనుకోకుండా జరిగిన ఈ పొరపాటు పట్ల నేను చాలా బాధపడుతున్నాను. ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం నాకు లేదు. ఈ పాటలోని వివాదాస్పద సాహిత్యాన్ని ఇప్పటికే మార్చారు.త్వరలోనే అప్డేట్ చేసిన కొత్త సాంగ్ ను విడుదల చేస్తారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడతానని హామీ ఇస్తున్నాను" అని మంగ్లీ పేర్కొన్నారు.

# కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

**కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి**


**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బ్రేకులు విఫలం కావడంతో ఓ సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి బీఎండబ్ల్యూ కారుపై బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఓ న్యాయవాది అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ వైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ కీసర టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే బ్రేకులు పని చేయలేదు. దీంతో అదుపుతప్పిన ట్యాంకర్, ముందు వెళుతున్న కారు (టూ 09 ఖీ 6662) మీదకు దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ ట్యాంకర్ కింద కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్యాంకర్‌ను తొలగించేందుకు క్రేన్లు, జేసీబీలను రంగంలోకి దించారు. సుమారు గంటపాటు శ్రమించి ట్యాంకర్‌ను పక్కకు తీసి, కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీశారు. వాహన రిజిస్ట్రేషన్ ఆధారంగా కారు యజమాని హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడకు చెందిన తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది: గుడివాడ అమర్నాథ్

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# చెపాక్‌లో సంజూ శాంసన్ మెరుపు సెంచరీ... చెన్నై భారీ స్కోరు!




చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుత సెంచరీతో మెరిశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సంజూ విధ్వంసక సెంచరీతో కదం తొక్కాడు. కేవలం 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 115 పరుగులు సాధించి చెన్నై భారీ స్కోరుకు బాటలు వేశాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు ఆయుష్ మాత్రే అర్ధశతకంతో రాణించడంతో, చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కాగా, ఐపీఎల్ లో సంజూ శాంసన్ కు ఇది నాలుగో సెంచరీ. ఈ సీజన్ లో మొదటిది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, అతని నిర్ణయం సరైంది కాదని చెన్నై బ్యాటర్లు నిరూపించారు. ఇన్నింగ్స్ ఆరంభంలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (18 బంతుల్లో 15) నెమ్మదిగా ఆడి 62 పరుగుల వద్ద తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు ఆయుష్ మాత్రేతో కలిసి సంజూ శాంసన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా శాంసన్ బౌండరీలతో విరుచుకుపడగా, మాత్రే అతనికి చక్కటి సహకారం అందించాడు. ఈ క్రమంలో రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. మాత్రే కూడా కేవలం 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతను 'రిటైర్డ్ అవుట్'గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (10 బంతుల్లో 20 నాటౌట్) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. శాంసన్‌తో కలిసి ఆఖరి 15 బంతుల్లోనే 37 పరుగులు జోడించాడు. మరోవైపు, ఢిల్లీ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. టి. నటరాజన్ 4 ఓవర్లలో ఏకంగా 54 పరుగులు సమర్పించుకోగా, లుంగి ఎంగిడి 41 పరుగులు ఇచ్చాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసినప్పటికీ, 39 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలర్‌గా నిలిచాడు.

# టాస్ గెలిచిన ఢిల్లీ... తొలి విజయం కోసం సీఎస్కే ఆరాటం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. ఈ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ పరాజయం పాలైన సీఎస్కే, ఈ మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల ఖాతా తెరిచి బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. టాస్ అనంతరం ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. "పిచ్ బ్యాటింగ్‌కు బాగుంది, అందుకే ఛేదనకు మొగ్గు చూపుతున్నాం. లక్ష్యం ఎంత ఉన్నా ఛేదించడానికే ఇష్టపడతాం. జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే మా జట్టు మరింత సమతూకంగా కనిపిస్తోంది. ఇది రెడ్ సాయిల్ పిచ్ కావడంతో మంచి బౌన్స్ ఉంటుందని అంచనా వేస్తున్నాం. సీఎస్కేను తక్కువ స్కోరుకే కట్టడి చేయడమే మా లక్ష్యం" అని వివరించారు.

మరోవైపు, సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "పిచ్ కాస్త పొడిగా ఉన్నట్లుంది. టాస్ విషయంలో మేం కూడా 50-50గా ఉన్నాం. ఈ మ్యాచ్ గెలిచి పాయింట్ల ఖాతా తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. బ్యాటింగ్ విభాగం బాగానే ఆడుతోంది, కానీ కొన్ని కీలక సమయాల్లో విఫలమవుతున్నాం. డివాల్డ్ బ్రెవిస్ తిరిగి జట్టులోకి రావడం సంతోషంగా ఉంది. మాట్ ఎడ్వర్డ్స్ స్థానంలో యువ బౌలర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు అవకాశం ఇచ్చాం" అని తెలిపాడు.

అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎంఎస్ ధోనీ గురించి రుతురాజ్ మాట్లాడుతూ.. "ధోనీ ప్రస్తుతం హోటల్‌లో ఉండి మాకు మద్దతు ఇస్తున్నారు. కానీ, చాలా త్వరలోనే మీరు అతడిని మైదానంలో చూస్తారు" అని చెప్పి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.

ఢిల్లీ క్యాపిటల్స్: పాతుమ్ నిస్సంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సమీర్ రిజ్వీ, అక్షర్ పటేల్ (కెప్టెన్), డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, అఖిబ్ నబీ దార్, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, టి నటరాజన్, ముఖేశ్ కుమార్.

ఇంపాక్ట్ సబ్స్: విప్రాజ్ నిగమ్, అశుతోష్ శర్మ, కరుణ్ నాయర్, దుష్మంత చమీర, నితీశ్ రాణా.

చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఆయుష్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, నూర్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జప్‌నీత్ సింగ్, ఖలీల్ అహ్మద్.

ఇంపాక్ట్ సబ్స్: మాథ్యూ షార్ట్, అకీల్ హోసేన్, కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్, మాట్ హెన్రీ.




# చెపాక్‌లో సంజూ మెరుపులు.. పసుపు జెర్సీలో తొలి అర్ధశతకం!



టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) తరఫున ఆడుతున్న అతను, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకం సాధించాడు. చెపాక్ స్టేడియం వేదికగా చెలరేగిన సంజూ, ఈ సీజన్‌లో తన తొలి హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. ఈ సీజన్‌లో ఆడిన తొలి మూడు మ్యాచ్ లలో విఫలమై నిరాశపరిచిన సంజూ, ఈ మ్యాచ్‌లో మాత్రం ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కేవలం 26 బంతుల్లోనే 9 ఫోర్ల సాయంతో 50 పరుగుల మార్కును అందుకున్నాడు. ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సీఎస్కే తరఫున తన తొలి హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. పసుపు జెర్సీలో ఇదే తొలి అర్ధశతకం కావడంతో సంజూ ఎంతో ఆనందంగా కనిపించాడు. తన కలల జట్టు అయిన చెన్నై తరఫున రాణించాలన్న పట్టుదలతో బరిలోకి దిగిన అతను, ఎట్టకేలకు తన బ్యాట్ పవర్ చూపించాడు. ప్రస్తుతం సంజూ 43 బంతుల్లో 90 పరుగులతో సెంచరీ దిశగా కొనసాగుతున్నాడు. చెన్నై జట్టు 15 ఓవర్లు ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి 160 పరుగులు చేసింది.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్

ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారం చేస్తున్నారు: మంగ్లీ

సినీ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆర్థిక వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేశారంటూ న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ మండిపడ్డారు. లాయర్ సుబ్బారావు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే, తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశానని ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బు తనది కాదని ఆమె స్పష్టం చేశారు. ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆమె కోరారు. కాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడితో పాటు మరికొందరిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి నుంచి ప్రాణహాని ఉందని ఆయన పేర్కొనడంతో పోలీసులు ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ మంగ్లీ ఎదురుదాడికి దిగడంతో ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ‘జన నాయగన్‘ లీక్‌పై విజయ్ దేవరకొండ ఆగ్రహం.. ఆ బాధ తనకు తెలుసని వ్యాఖ్య

తమిళ నటుడు విజయ్ నటించిన ‘జన నాయగన్‘ చిత్రానికి సంబంధించిన కొన్ని కీలకమైన ఫుటేజ్ ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్‘ వేదికగా స్పందిస్తూ, చిత్ర బృందానికి తన పూర్తి మద్దతు ప్రకటించారు.““జన నాయగన్‘ లీక్ వార్త నాకు కోపం తెప్పించింది. నా కెరీర్ ప్రారంభంలో ఇలాంటి అనుభవం ఎదుర్కొన్నాను. ఆ బాధ, నష్టం ఎలా ఉంటాయో నాకు వ్యక్తిగతంగా తెలుసు. ఈ చర్య కేవలం ఒకరిపై దాడి కాదు, నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు.. ఇలా ఎందరివో కలలు, శ్రమ దీనిపై ఆధారపడి ఉంటాయి“ అని విజయ్ దేవరకొండ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, దీని వెనుక ఉన్న వారిని గుర్తించాలని, లేదంటే ఇది వ్యవస్థ వైఫల్యంగానే చూడాల్సి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.విజయ్ దేవరకొండతో పాటు రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, సూర్య వంటి అగ్ర తారలు కూడా ఈ లీకేజీని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రమాదం కాదని, వ్యవస్థ వైఫల్యమని కమల్ హాసన్ వ్యాఖ్యానించారు. సర్టిఫికేషన్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యమే పైరసీకి ఆస్కారం కల్పిస్తోందని ఆయన అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రజనీకాంత్ డిమాండ్ చేశారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పూజా హెగ్డే కథానాయికగా నటించారు.





# దళపతి ఆఖరి చిత్రానికి పైరసీ సెగ.. పూజా హెగ్డే ఆవేదన

తమిళ చిత్రసీమలో తిరుగులేని ఆధిపత్యం చలాయించిన దళపతి విజయ్, రాజకీయ అరంగేట్రం నేపథ్యంలో నటించిన చివరి సినిమా ‘జన నాయగన్’ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సెన్సార్ ప్రక్రియలో జాప్యం కారణంగా విడుదల కాలేకపోతున్న ఈ చిత్రం, అనూహ్యంగా ఆన్‌లైన్‌లో లీక్ కావడం కోలీవుడ్‌తో పాటు భారతీయ చిత్ర పరిశ్రమను షాక్‌కు గురిచేసింది. ఈ దురదృష్టకర పరిణామంపై హీరోయిన్ పూజా హెగ్డే స్పందిస్తూ తీవ్ర ఉద్వేగానికి లోనయింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించేందుకు వేలాది మంది టెక్నీషియన్లు పడే కష్టం ఈ ఒక్క లీక్‌తో బూడిదలో పోసిన పన్నీరవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక సినిమాకు జరిగిన నష్టం కాదని, కళాకారుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి అని ఆమె పేర్కొంది. మరోవైపు, ఈ పైరసీ ఉదంతం సినీ దిగ్గజాలను ఏకతాటిపైకి తెచ్చింది. రజనీకాంత్, చిరంజీవి, సూర్య వంటి అగ్ర తారలు ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తూ, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక చిత్రాన్ని ఇలా అగౌరవపరచడం సమంజసం కాదని, అభిమానులందరూ పైరసీని తిరస్కరించి థియేటర్లలోనే సినిమాను చూడాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే చిత్ర నిర్మాణ సంస్థ లీకులకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలకు దిగింది. అక్రమంగా క్లిప్పులను ప్రసారం చేసే సోషల్ మీడియా ఖాతాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. సినిమాను కాపాడుకోవాల్సిన బాధ్యత సినీ ప్రేమికులందరిపై ఉందంటూ పరిశ్రమ పెద్దలు గళం విప్పుతున్నారు.